# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 11 జనవరి, 2026 | పేజీలు : 08


గ్రామీణ ఉపాధిహామీ పథకం రద్దుకు

## కేంద్రం కుట్రను ప్రతిఘటించండి




మెయిన్‌లో

ప్రతి అక్షరం ప్రజల పక్షం అంటూ

## అక్షర సమరం చేస్తున్న ప్రజాపక్షం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రతి అక్షరం ప్రజల పక్షం అంటూ ప్రజల పక్షాన నిలబడి అక్షర సమరం చేస్తున్న ప్రజా పక్షం దినపత్రిక అనతికాలంలోనే ప్రజల ఆధరాభిమానాలు చురగొందని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ 2026 ప్రజా పక్షం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పక్షం దినపత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సామాన్య ప్రజల గొంతుకగా మారి ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా నిలబడుతూ అనునిత్యం అక్షరాన్ని ఆయుధంగా మలచుకుఒని ప్రజల ఆధరాభిమానాలు చురగొంటూ ముందుకు సాగుతున్న ప్రజాపక్షం దినపత్రిక ముమ్ముందు అగ్రస్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని

## ప్రయివేట్‌పరం చేయడాన్ని మార్చుకోవాలి




**ప్రజాపక్షం/ములుగు:** మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజడ్ కిచెన్ పేరుతోని ప్రయివేట్ పరం చేసే విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చుకోవాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన తెలగాణ మధ్యాహ్న భోజన పథకం జిల్లా కమిటీ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ విద్యావ్యవస్థ మీద ముఖ్యమంత్రి సమీక్ష చేస్తున్న సందర్భంలో గతంలో ఆకునూరి మురళి కమిషన్ ద్వారా మధ్యాహ్న భోజన పథకం విషయంలో రిపోర్టు తయారు చేయించుకోవడం జరిగింది, కానీ ఆ రిపోర్టులను ఏ మాత్రం బయట పెట్టకుండా వారు చేసిన అమూల్యమైన సూచనలను తీసుకోకుండా శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకోకుండా ప్రయివేట్ పరం చేయడానికి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతోని రెండు నియోజకవర్గాలకు ఒకటి చొప్పున అక్షయపాత్ర అనే పేరుతోని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు కట్టబెట్టడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఒక సారి పునః సమీక్ష చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని లేకుంటే ప్రభుత్వ మనుగడ చేయలేవని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 54,200 కుటుంబాలు ఆందోళనకు దిగే పరిస్థితులను కల్పించకూడదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు కుదుముల సమ్మక్క, ముద్దబోయిన భారతి, పౌర రాధ, మాలగాని కమలక్క, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గూడూరు:** వెదజల్లె పద్ధతిలో వరి సాగు చేస్తే రైతులకు అధిక ప్రయోజనాలు సమకూర్తాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సరిత అన్నారు శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బోద్దు గొండ గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సరిత మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ వ్యవసాయ విస్తరణ అధికారి మనోజ్‌లు క్షేత్రస్థాయి పర్యటన చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాలు లబ్దిసులభంగా పోందవచ్చని పీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి అన్నారు.రైతులు వెదజల్లె పద్ధతిలో వరి సాగు చేస్తే కూలీల ఖర్చు ఆఅవుతుందని నీటి వినియోగం 30 నుండి 35 శాతం వరకు తగ్గుతుందని పంట త్వరగా 15 రోజులలో చేతికొస్తుందని అన్నారు.రైతు రిజిస్ట్రేషన్ ఫార్మర్ ఐడి వల్ల బీమ సబ్బడీలు రుణాలు డీలురుణాలు పథకాలు త్వరగా అందుతాయి. అని ఒక ఐడితో లబ్దినేరుగా భ్యాంక్ ఖాతాలోకి వస్తుందని అన్నారు.సృష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయని రైతు రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు భూమి పాసుబుక్ ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ తప్పసరి అని అన్నారు.రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని మండలంలో తగినంత యూరియా సరఫరా చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్‌మాలిక్ తెలిపారు.

## వెదజల్లె వరి సాగులో రైతులకు అధిక ప్రయోనాలు



పేదింటి ఆడపడుచులకు

## సిఎం రేవంత్‌రెడ్డి పెద్దన్న

**ప్రజాపక్షం/కొడకండ్ల:** పేదింటి ఆడపడుచులకు వివాహాల సమయంలో ఆదుకుంటూ సీఎం రేవంత్‌రెడ్డి పెద్దన్నగా మారారని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేధికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది అర్హులైన లబ్దిదారులకు మొత్తం రూ.45,05,220 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సామాజిక సమానత్వాన్ని పెంపొందిస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని బలోపేతం చేస్తున్నాయన్నారు.ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్దిదారులకే ఆర్థిక సహాయం చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కెటిఆర్ అహం తగ్గించి మాట్లాడు



ప్రజాపక్షం/ఆత్మకూరు : తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీని ప్రజలు ఓడించిన కెటీఆర్ అహం తగ్గలేదని పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నాడు. ఆత్మకూర్ మండల కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున కేటీ ఆర్ డౌన్ డౌన్ అంటూ నిరసనలు తెలుపుతూ యూత్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్ అధ్యక్షతన కేటీ ఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం ముఖ్య అతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కేటీఆర్ రాజకీయాల్లో నిలదొక్కుకోవడానికి వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకరమని ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేకనే ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 80 శాతం సీట్లలో కాంగ్రెస్ పార్టీ గెలవటంతో కేటీర్ కు మతిభ్రమించిందని దుయ్యబట్టారు.రానున్న మున్సిపాలిటీ,ఎంపిటిసి,జడ్పీటిసి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీ సీట్లలో గెలుస్తుందని అన్నారు.వెంటనే కేటీర్ చేసిన అహంపూరిత మాటలను వెనక్కి తీసుకుని లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్,నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్లు ఎండి ఉస్మాన్ పాషా,అచ్చ వర్ధ, మచ్చ రాజేష్, మండలాల అధ్యక్షులు నల్ల సుధాకర్,అప్పం కుమారస్వామి, ఉపాధ్యక్షులు కొక్కరకొండ కిరణ్,సిలువేరు రాఘవ,మడిపల్లి రాజు, మురళీ కరీం,షరీఫ్, అమీర్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ధర్నా ఉద్రిక్తం

ప్రజాపక్షం/జనగామ: ఇటీవల కేటీఆర్ జనగామలో చేసిన వాఖ్యలు పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. యూత్ కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ కటౌట్‌ను ఉరితీయగా, బిఆర్ఎస్‌వి నాయకులు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి కటౌట్లను ఉరితీశారు. శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు మళ్లీ కేటీఆర్ చిత్ర పటానికి చెప్పుల దండలు వేసి ఆర్‌టిసి చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నంలో కేటీఆర్ చిత్ర పటం తలకు తగిలి ఓ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు గాయమైంది. దీనితో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్‌టిసి చౌరస్తాలో నిరసనకు దిగారు. దీనితో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. యూత్ కాంగ్రెస్ ధర్నా ఉద్రిక్తంగా మారింది. సుమారు గంటలకు పైగా నిరసన తెలపడంతో వాహనాలు నిలిచిపోయి ట్రాఫ్ జామ్ అయింది. చివరకు కొందరు యూత్ కాంగ్రెస్ నాయకులను బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొందరికి నచ్చజెప్పడంతో ముగిసింది. కేటీఆర్ వాఖ్యల నేపధ్యంలో జనగామలో ఒకరికి మించి మరోకరు కార్యక్రమాలు చేస్తుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందన్నది పోలీసులకు సవాల్‌గా మారింది. బిఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# నిరసన కార్యక్రమంలో ఉద్రిక్తత

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ అనుబంధ సంఘం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటానికి చెప్పులు వేసి నిరసన తెలుపుతున్న సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.ఈ క్రమంలో ఓ ఎన్ఎస్‌యూఐ కార్యకర్త తలకు తీవ్ర గాయమై రక్తస్రావమంది. పోలీసుల తీరును నిరసిస్తూ కార్యకర్తలు చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలకు, పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగగా, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు రంగంలోకి దిగారు.

# భూ భారతి మోసాలపై కేసు నమోదు

ప్రజాపక్షం/జనగామ: మీ సేవా సెంటర్లలో భూ భారతి స్లాట్ బుకింగ్ సందర్భంగా జరిగిన మోసాలపై జనగామ పోలీసులు కేసు నమోదు చేశారు. జనగామ తహశీల్దార్ ఇంద్రవల్లి హుస్సెన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సిఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 24న భూ రిజిస్ట్రేషన్‌లో ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ విలువ ఆధారంగా చెల్లించవలసిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చలానా మొత్తాన్ని పూర్తిగా చెల్లించకుండా అత్యల్ప మొత్తం మాత్రమే చెల్లించినట్లు తమకు ఆధారాలు లభ్యమైనట్లు తహశీల్దార్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కింది సంఖ్యలు తీసివేసి పై మొత్తాన్ని చెల్లించడం జరిగిందన్నారు. డాక్యుమెంట్ నెంబర్ 1834/2025కి చలానా లక్షా 26వేల 133 రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం 1261 మాత్రమే చెల్లించి లక్షా 24వేల 872 రూపాయల మోసానికి పాల్పడ్డారని, అలా 10 డాక్యుమెంట్లలో 8లక్షల 68వేల 884 రూపాయలకు గాను లక్షా 33వేల 7 రూపాయలు చెల్లించి 8లక్షల 55వేల 577 రూపాయలు చెల్లించకుండా మోసాలకు పాల్పడినట్లు తహశీల్దార్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. విచారణలో దోషులను పట్టుకుంటామని ఎంతటి వారైనా వదలిపెట్టకుండా అరెస్ట్ చేస్తామని సిఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం కూడా సుమోటాగా కేసు నమోదుచేసి విచారణ జరపాలని, రాష్ట్రంలో అన్ని చోట్ల ఇలాంటి విచారణ చేయాలని చీఫ్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు.

# వీరభద్రుడి కళ్యాణంతో జాతర బ్రహ్మోత్సవాలు





ప్రజాపక్షం/భీమదేవరపల్లి:ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం కొత్తకొండలో కొలువైన భద్రకాళీ సమేత వీరభద్రుడి కళ్యాణం తో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు ఈవో కిషన్ రావు తెలిపారు.కళ్యాణ మహోత్సవంతో జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.ఈ నెల 11న త్రిశూలార్చన,12న బలిహారణ,13న లక్ష బిల్వార్చన,14న భోగిపండుగ సంబరాలు,15న మకర సంక్రాంతి పురస్కరించుకొని బండ్ల తిరుగుట,16న పుష్పయాగం,17న త్రిశూల స్నానం,18న అగ్ని గుండాలు,స్వామి వారి గ్రామ పర్యటనతో బ్రహ్మోత్సవాల ముగింపు ఉంటుంది.ఏటా జరిగే ఈ జాతరకు మూడు లక్షలకుపైగా భక్తులు రానున్నారు. **స్థల చరిత్ర:** కాకతీయ సామ్రాజ్య కాలంలో ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్మిన అపురూపమైన శైవక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం. ఈ క్షేత్రం కేవలం ఒక దేవాలయం మాత్రమే కాదు ఇది శివతత్త్వానికి, వీరత్వానికి, తపోబలానికి సాక్ష్యంగా నిలిచిన పవిత్ర స్థలం పురాణ గాథల ప్రకారం, దక్షయాగం అనంతరం పరమశివుని ఆజ్ఞతో అవతరించిన వీరభద్రుడు తన ఉగ్ర రూపాన్ని శాంతింపజేసుకోవడానికి ఈ కొండపైన ఘోర తపస్సు చేసి ఆత్మలింగ రూపంలో వెలసినట్లు భక్తుల విశ్వాసం. ఇవి కాకతీయుల కాలంలోని జల నిర్వహణ ప్రతిభను, శివభక్తిని ప్రతిబింబిస్తాయి. **మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాలు:** ఈ పుణ్యక్షేత్రంలో ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. సూర్యనారాయణుని గమనాన్ని ఆధారంగా చేసుకొని జరిగే ఈ మహోత్సవం, కాలచక్రానికే ప్రతీకగా నిలుస్తుంది. ఈ సమయంలో వీరభద్ర స్వామిని దర్శించి మొక్కులు చెల్లిస్తే, శత్రు బాధలు, శరీర సంబంధమైన వ్యాధులు, గ్రహపీడలు, సమస్త ఈతి బాధలు తొలగిపోతాయని భక్తుల అచంచల విశ్వాసం. కొత్తకొండ వీరభద్ర స్వామి క్షేత్రం భక్తికి, చరిత్రకు, ఆధ్యాత్మిక శక్తికి చిరస్థాయిగా నిలిచిన మహా క్షేత్రంగా నేటికీ వెలుగొందుతోంది.

# ఘనంగా గోల్డెన్ ఓక్ స్కూల్స్ వార్షికోత్సవం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వరంగల్, హనమకొండలోని గోల్డెన్ ఓక్ స్కూల్స్ హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్ర ఆడిటోరియంలో ఛైర్మన్ గంటా రవికుమార్ మార్గదర్శకత్వంలో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది.మహిళల బలం, స్థితిస్థాపకత, విజయాలను గౌరవించే నారీ శక్తి: మహిళా సాధికారతను జరుపుకోవడం అనే వార్షికోత్సవ థీమ్‌తో సమాజం, సంస్కృతి, దేశ నిర్మాణంలో మహిళల సహకారాన్ని ప్రదర్శించే ప్రదర్శనలు జరిగాయి. విద్యార్థులు మహిళా సాధికారత, లింగ సమానత్వాన్ని జరుపుకుంటూ నృత్యాలు, స్కిట్‌లు, ప్రసంగాలు ప్రదర్శించారు. ఈ థీమ్ విశ్వాసం, నాయకత్వం, సమాజంలో మహిళల పాత్రల గౌరవాన్ని నింపడంపై, రెట్రో రివైవల్: ఎ బ్లాస్ట్ ఫ్రోమ్ ది పాస్ట్ అనే థీమ్ విద్యార్థులను, అతిథులను గత దశాబ్దాల గుండా ఆహ్లాదకరమైన ప్రయాణానికి తీసుకెళ్లింది, గ్రూవీ పర్ఫార్మెన్స్‌లు, ఫంకీ డ్యాన్స్‌లు, క్లాసిక్ మ్యూజిక్‌లను ప్రదర్శించింది. ఈ వేడుకలు విద్యార్థుల విద్య, కళలు, క్రేవిచర్యాలలో ప్రతిభను ప్రదర్శించాయి.

# సిపిఎస్ రద్దు, పిఆర్‌సి సాధనకు త్వరలో కార్యాచరణ




ప్రజాపక్షం/హనుమకొండ : సీపీఎస్ రద్దు, పీఆర్సీ సాధన అజెండా గా త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ తెలిపారు. శనివారం హనుమకొండ ఎస్టీయూ భవన్ లో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కామగోని రాంబాబు అధ్యక్షతన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 51 శాతం ఫిట్ మెంట్ తో నూతన పీఆర్సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు అంశాలే ఎజెండాగా త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ప్రభుత్వం నెల నెలా విడుదల చేస్తున్న 700 కోట్లు బకాయిలు ఏ మాత్రం సరిపోవటం లేదని, నెలకు1000 కోట్లు కేటాయించి ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు అన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు, సాంబయ్య, సూర రమేష్, సదయ్య, ఆర్ సుధాకర్ రెడ్డి, మాలోత్ గణపతి, మధు లిమాయే, దానం నాగరాజు, శివకోటి, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# శబరిమలకు భక్తులను సిద్ధం

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల అయ్యప్ప మాలధారణ పొందిన స్వాములు శనివారం అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో గురు స్వామి జానకి రామారావు స్వాములకు ఇరుముడి కట్టి శబరిమలకు భక్తులను సిద్ధం చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములు శరణు ఘోషతో ప్రాంగణం దద్దరిల్లింది. స్వామి శరణం..అయ్యప్ప శరణం.... భగవాన్ శరణం.... భగవతి శరణం .... స్వామియే అయ్యప్పో.... అయ్యప్పో స్వామియే.... అంటూ అయ్యప్ప పాటలు పాడుతూ శబరిమలై కి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, గత స్వాములు, కన్య స్వాములు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని

ప్రజాపక్షం/భీమదేవరపల్లి : ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టిఏ) హనుమకొండ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ మరియు స్టూడెంట్ టెడ్ ఎడ్ టాక్స్ ను వరంగల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్.ఐ.టి) లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జూనియర్ విభాగంలో జరిగిన స్టూడెంట్ టెడ్ టాక్స్ పోటీలలో ముల్కనూర్ మోడల్ స్కూల్ కి చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని సి.హెచ్. సంకీర్తన జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఈనెల 24న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎండి ముజీబుర్ రెహమాన్, కే. శ్రీనివాస్, శ్రీవాణి, హైమావతి మరియు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు.

# సర్క్యూట్ హౌస్ రోడ్డులో డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ సర్క్యూట్ హౌస్ రోడ్డులో కల చర్చి ఎదురుగా ఉన్న ఒక రెస్టారెంట్ నుండి వచ్చే డ్రైనేజ్ కాలువ నిండి రోడ్డుపై దుర్వాసనతో మురుగు నీరు ప్రవహిస్తూ వాహనదారులు, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించింది. ఈ సమస్యను పలుమార్లు సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ వార్తాపత్రికలు మరియు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన విజ్ఞప్తికి స్పందించిన కాంగ్రెస్ నాయకులు నాయిని లక్ష్మి రెడ్డి తదితరుల శ్రద్ధతో ఈరోజు సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రోక్లైనర్ ద్వారా కాలువ శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఇనం శ్రీను జవాన్ దామోదర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి తోడ్పడడం అభినందనీయం

ప్రజాపక్షం/జనగామ: సామాజిక బాధ్యతతో కార్పోరేట్ సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ సంస్థ రౌండ్ టేబుల్ ఇండియా వారి సహకారంతో అసంపూర్తి భవనాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు మెరుగైన వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సహాయ కార్యదర్శి రామరాజు, సంస్థ ప్రతినిధులు నాగలక్ష్మి, సునీల్ కుమార్, పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో గ్రీన్‌వుడ్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి పొందారు. ఈ సందర్భంగా శనివారం ఉపాధ్యాయుడు మొగిలి, విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సత్కరించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 7,8,9 తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో సంతోషపు నైనీ, వెన్నపురెడ్డి మధుప్రియ రిక్రియోషనల్ మ్యాథమెటికల్ థింకింగ్ అంశంపై ఉత్తమ ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు కామారెడ్డి ఎంఎల్‌ఏ కాటిపల్లి వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ప్రథమ పురస్కారం అందుకోవడం ఆనందమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ మాంటిస్సోరి విద్యార్థికి గోల్డ్ మెడల్

**ప్రజాపక్షం/హహన్‌పర్తి :** వర్ధన్నపేట మండలం ఇల్లందులో నిర్వహించిన మూడో అంతరాష్ట్ర కరాటే ఛాంపియన్ పోటీల్లో హనుమకొండ గోపాల్ పూర్ లోని కేంబ్రిడ్జ్ మాంటిస్సోరి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి రేణుకుంట్ల అషేర్ ఇవాన్ తన విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ సాధించాడు.ఈ సందర్భంగా పలువురు అషేర్ ఇవాన్ ని అభినందించారు . పిల్లల్లోని నైపుణ్యం గుర్తించి వారిని ప్రోత్సహిస్తున్న స్కూల్ యజమాన్యానికి తల్లిదండ్రులు ప్రియా సురేష్ ధన్యవాదాలు తెలిపారు.

## విద్యాభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే కడియం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 18 నెలలో పూర్తి చేయించి 202728 విద్యా సంవత్సరానికి నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తానని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కోనాయిచలం గ్రామ సమీపంలో నిర్మించబోతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి వరంగల్ ఎంపీ కడియం కవ్య, తెలంగాణ ఈడబ్ల్యూడీసీ ఎండీ గణపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కడియం మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి, విద్యార్థులకు తోడ్పడే ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు 200 కోట్లతో అత్యాధునిక హంగులతో కార్పోరేట్ స్థాయిని మించే విధంగా మన విద్యా సంస్థలు బ్రహ్మాండంగా ఉండబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమటి చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ రావు, ఆర్డీవో వెంకన్న, పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వరాలయంలో హైకోర్ట్ రిజిస్టర్ పూజలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మి నరిసంహస్వామి ఆలయంలో శనివారం హైకోర్ట్ రిజిస్టర్ డి రవీంద్ర శర్మ, సురేఖ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అదేవిధంగా జనగామ ఆర్డీవో గోపిరామ్ దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మన్న, డీవీ ఆర్ శర్మ, అనిల్‌కుమార్, నాగరాజు, పాల్గొన్నారు.

## కన్నులపండుగగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామంలోని మినలాపురం ఉష, హన్మంతరావు స్వగృహంలో గత ఐదు రోజులుఆ జరుగుతున్న పూజలు శనివారం ముగిశాయి. ఐదు రోజులుగా వేదపండితులతో నిత్య పూజలు జరిగాయి. శనివారం జరిగిన కళ్యాణంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ స్వర్ణలత శివకుమార్‌గౌడ్, చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్వప్న సాగర్‌గౌడ్, సిద్ది రాములు, వేణుగోపాల్, రాధ, నాయకులు సిద్దా రెడ్డి, ఆంజనేయులు, సాగర్ గౌడ్, పాల్గొన్నారు.

## 'విబి–జి రామ్ జి' చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, ప్రజలకు ఉపాధి,పంచాయతీలకు పాలన హక్కులు కల్పించాలని, మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారలను నిర్వీర్యం చేస్తోందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(ఎంజిఎన్ఆర్ఇజిఎస్) స్థానంలో తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ చట్టం గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేద ప్రజల పైన ప్రమాదకరమైన మార్పులను పూర్తిగా ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. అంతే కాకుండా బీజేపీ కేంద్రంలో తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల పేద ప్రజలు ఉపాధిని కోల్పోతారని అంతేకాకుండా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దినసరి కూలీలకు కనీస వేతనాల కన్నా తక్కువ వేతనాలు చెల్లించి దోపిడి చేసేందుకే ఈ చట్టం మార్పు చేవారన్నారు. దీనివల్ల ముఖ్యంగా మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోతారని దళిత ఆదివాసి గిరిజనుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని రానున్న రోజుల్లో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు కుప్ప కూలిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు సాయి, అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ,పట్టణ నాయకులు ,ఖలీల్ , ఎడ్ల రమేష్ ,పద్మం ప్రవీణ్, దిలీప్, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ



**నడికూడ/ప్రజాపక్షం:** కంటి వెలుగు పథకం స్ఫూర్తితో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ 28న సొంతూరు హన్మకొండ జిల్లా నడికూడ మండలం వరికోల్ గ్రామంలో ఉచిత కంటి పరీక్ష,ఉచిత కళ్ల జోళ్లు పంపిణీకి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి.ఇందులో భాగంగా ఉచిత కంటి పరీక్షల అనంతరం నేడు ఎమ్మెల్సీ పోచంపల్లి కుమార్తె జన్మదిన సందర్బంగా ఉచిత కళ్ల జోళ్లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఊరి అభివృద్ధి కోసం తవ శాయశక్తులా కృషి చేస్తూనే ఉంటానని, గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తానని,ప్రజలు బాగుండాలని,అందులో మేముండాలి,ప్రజలు సంతోషంగా ఉండాలని భగవంతుని కోరుతున్నానని అన్నారు.పుట్టిన ఊరికి సేవ చేయాలన్న ఆలోచనతో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అందరివాడు, అందరి బాగోగులు చూసుకునే నికార్సైన మృదు స్వభావి అని అంటూ,గ్రామ పంచాయతీ పాలకవర్గం,గ్రామ నాయకులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రెండు మండలాల సర్పంచులు,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్‌లో విద్యుత్ సమస్యలపై ప్రజా బాట




**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఎల్లాపూర్ గ్రామంలోవిద్యుత్ సబ్ స్టేషన్ క్రింద ఉన్నటువంటి కరెంట్ సమస్యల గురించి ప్రజా బాట అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ శిరీష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో విద్యుత్తు సమస్యల ప్రజాభాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కరెంట్ సమస్యలు,ఇనుప పోల్స్,లూజు వైర్లు ఉన్నట్లయితే తెలియజేయాలని గ్రామ ప్రజలను,రైతులనుకోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రైతులకు ఎలాంటి నష్టం లేకుండా కరెంట్ సమస్యలు,కరెంట్ పోల్స్ గాని ఇతర కరెంట్ సంబంధిత పనులు చేయాలని ఏఈ శిరీష్ కుమార్ నుకోరారు.రైతులకు ఎటువంటి ఇన్ఫర్మేషన్ లేకుండా ఇష్టానుసారంగా కరెంట్ పోల్స్ వేస్తున్నారని రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. రైతులకుఒక పోలుకావాలంటే. డిడి కట్టాలని రూల్స్ వేస్తారనిరైతులు, గ్రామ ప్రజలు తమ బాధను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలకేంద్రంశివారు లోని ఉప్పరపల్లికి చెందిన మద్దెల సోములు (59) గత డిసెంబర్ నెల 25వ తేదీన ఇంట్లో నుండి వెల్లిపోయి మావ్యవసాయ భావిసమీపంలోని చెట్లపొదలలో చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది, మృతుని కుమారుడు అన్వేష్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎంకు తరలించికేసునమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతోందని ఎస్సై సురేష్ తెలిపారు, కుటుంబసభ్యులు, గ్రామస్తుల వివరాల ప్రకారం మృతుని భార్య గత పదమూడు సంవత్సరాల క్రితం మృతిచెందగా నాటి నుండి తరచుగా ఇంటిలో నుండి వెల్లేవాడని అదేక్రమంలోనే ఎటోవెల్లిపోయాడని చుట్టుప్రక్కల, బంధువులవద్ద ఆరాతీయగా ఎక్కడా ఆచూకి తెలియలేదు తానేతిరిగి వస్తాడని అనుకున్నాము అతను మానసికంగా మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి మిస్సింగ్ వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తి కీర్తి సురేష్ 27 రాల మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి 07–01–2026 రోజున ఇంటిలోనుండి వెల్లి పోయాడని తన తండ్రి కీర్తి వెంకట నర్సు శనివారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎ సురేష్ తెలిపారు.

## పిఆర్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్యకు సన్మానం

**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలంలో అబ్బాయిగూడెం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ డైరెక్టర్ గుమ్మడి సోమయ్యను శాలువా పూల బొకేతో సన్మానం చేశారు. గ్రామస్తులు యూత్ మహిళలు గ్రామంలో అందరు కలిసి ఐక్యమత్యంతో మనలో ఉన్న వ్యక్తి మన ఆదివాసీ సమాజం నుండి అంచాలంచాలుగా ఎదిగిన గుమ్మడి సోమయ్య అని కొనియాడారు. ముందుగా మంగపేట మండలానికి జడ్పీటీసీ గా గెలుపొంది తర్వాత కమలాపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ములుగు జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ఎన్ఆర్ ఈజీసీ డైరెక్టర్ గా ఎదిగిన మా ఆదివాసీ ముద్దు బిడ్డ అని కొనియాడి సంబరాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరామ్, రెడ్డి, పూజారి సురేందర్, శానం సత్యం, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పల్లి వెంకటేశ్వర్లు, మారబోయిన గోవర్ధన్, నల్లెబోయిన, లక్ష్మణ్, దొర ఎట్టి సారయ్య, పాలొగొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రెలు మృతి

**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యుత్ షాక్‌తో గొర్రెలు మృతి చెందిన సంఘటన శనివారం తొర్రూరు మండల పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన తేజావత్ సునీత, వెంకన్న దంపతులకు మండలంలోని ఫత్తేపురం శివారులో ఎన్ఎల్ఎం గొర్రెల ఫామ్ ఉంది. సదరు గొర్రెలను కాపరి రోజువారిలానే మేతకు గోపాలగిరి గ్రామ శివారుకు తీసుకెళ్లాడు. మేత మేసే క్రమంలో విద్యుత్ తీగలు తగిలి రెండు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. అక్కడ విద్యుత్ స్తంభం విరిగి పడిందని, తీగలకు విద్యుత్ ప్రసారమవుతున్న కారణంగానే గొర్రెలు మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు రూ.20వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

## మట్టెవాడ గ్రామంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టెవాడ గ్రామంలో గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ ఐదవ రోజు కొనసాగింది.అందులో భాగంగా బాలుర వాలంటరీస్ నెలవంచ అనే గుట్టల మధ్య ఉన్న గ్రామానికి వెళ్లి సేవా కార్యక్రమాలు కాలువలు లో ఉన్న మట్టి తీసి గ్రామాన్ని శుభ్రం చేశారు. అదేవిధంగా బాలికల వాలంటరీ బృందం మట్టెవాడలోని హౌస్ హూల్డ్ సర్వే చేయడం జరిగింది.అనంతరం రెండు గంటలకు కళాకారుడు ప్రేమ్ కుమార్‌చే అమ్మరైతు చెట్టు ప్రకృతి మొదలగు అంశాలపై తన పాటలతో వాలంటైర్స్ అధ్యాపక అతిథులను ఊగించారు. ఈకార్యక్రమానికి ప్రిన్సిపాల్ పరశురాములు ,రామనరసయ్య రిటైర్డ్ ప్రిన్సిపాల్ మంగపతిరావు అధ్యాపకులు శ్రీధర్ సింగ్ రవికుమార్ హాస్టల్ వెల్పేర్ అఫిసర్ శ్రీకాంత్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిన్న మల్లు చిట్టిబాబు పాల్గోన్నారు.

## సంక్రాంతి పండుగను సురక్షితంగా జరుపుకోవాలి

**ప్రజాపక్షం/కాటారం:** సంక్రాంతి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని ఎన్పీడిసిఎల్ ఎస్ ఈ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో సంక్రాంతి పండుగవేళ పతంగులను ఎగురవేస్తారని ఇలాంటి సమయంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా గాలిపటాలు ఎగురవేయాలని, ఖాళీ ప్రదేశాల్లో మైదానాల్లో మాత్రమే ఎగురవేయాలని తలెఇపారు. పక్షులు, మనుషులకు హాని చేసే చైనా మాంజాను వాడడం ప్రమాదకరమని తెలిపారుపతంగులు ఎగురవేసే క్రమంలో విద్యుత్ వైర్లకు తగిలినా, విద్యుత్ వైర్లు తెగి పడినా వాటిని తాకకుండా టోల్ ఫ్రీ నంబర్1912కు కాల్ చేయాలని సూచించారు.

## క్షతగాత్రుడిని పరామర్శించిన నాగజ్యోతి

**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండల బిఅర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి కుమారుడు క్షతగాత్రుడు అయ్యాడు విషయం తెలియగానే గుడివాడ శ్రీహరి స్వగృహం అయిన బోరు నర్సాపూర్ గ్రామానికి వెల్లి బడే నాగజ్యోతి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని శ్రీహరి కుటుంబానికి ఓదార్చి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, చల్లగురుగుల తిరుపతి, ఇంతిహాస్ భుట్టో రావుల, రమణ, రమేష్, పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 116 మంది లబ్దిదారులకు రూ.1,16,13,456 విలువైన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని పేర్కోన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరస్వతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ చైర్‌పర్సన్ లావుడియా మంజుల భాస్కర్, సర్పంచులు, నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పాల్గొని దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 94 మంది అర్హులైన లబ్దిదారులకు మొత్తం రూ.9410904 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారుల చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల కుటుంబాలలో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వక్ అహ్మద్, శ్రీరామ్, కృష్ణమూర్తి గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని వడ్డేగూడెం గ్రామానికి చెందిన దుద్దుల చంద్రమౌళి తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వడ్డగూడెం గ్రామానికి చెందిన చంద్రమౌళి కులవృత్తిలో భాగంగా రోజువారీగా మండలంలో శంకర్ తండా గ్రామంలో గల తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా మోకు జారడంతో కిందపడడం జరిగింది. దీంతో గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే 108 వరంగల్ హాస్పిటల్‌కు తరలించారన్నారు. పేద కుటుంబానికి చెందిన ఆయనున్న ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## హైస్కూల్ గేటు నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/కొడకండ్ల:** స్థానిక హైస్కూల్‌లో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు విద్యార్థుల భద్రత కోసం సర్పంచ్ క్రాంతి గౌడ్ శనివారం గేటు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాఠశాల ఆవరనలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని హెచ్‌ఎం ఫిర్యాదు చేయడంతో సర్పంచ్ వెంటనే స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు సురక్షిత వాతావరణం కలిచడమే తమ బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/కాటారం:** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌లను విద్యుత్ 2025 చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియూ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతల రజినీకాంత్,కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్మకూరు శ్రీకాంత్ డిమాండ్ చేసారు.శనివారం మండలకేంద్రంలో జీపు జాత నిర్వహించారు.ఈ సందర్భఃగా వారు మాట్లాడుతూ పది మండలాల్లో జీపుజాత కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు.క్రేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలను రద్దు చేయాలని కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు,సకలజనులలో చైతన్యంకోసం జీపు జాత నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రజలు యాత్రను విజయవంతం చేయాలని కోరారు.కార్మిక వర్గానికి వ్యతిరేకంగా యజమానులకు లాభం చేకూర్చే చట్టాలను వెంటనే వెన్నిక్కి తీసుకోవాలని డామాండ్ చేసారు.మహాత్మాగాంధీ పేరును ఉపాధి హామీ పథకంలో యదావిధిగా కొనసాగించాని డిమాండ్ చేసారు.ఉపాధిహామీలో రాష్ట్రపభుత్వం వాటాగా నిర్ణయించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టలేవని పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం అడుగులు వేస్తుందని అన్నారు.ఉపాధిహామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించడానికి గ్రామపంచాయితీలలో తీర్మాణాలు చేయాలని డామాండ్ చేసారు.కార్పోరేట్ శక్తులకు లాభం చేకూర్చే చట్టాలను వెంటనే రద్దుచేయాలని విద్యుత్ చట్టంతో వినియోగదారులు నష్టపోతారిన అన్నారు.ఈ నెల 19న జిల్లా కేంద్రంలో జాతర ముగింపు కార్యక్రమం ఉటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజేందర్ పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క అండతో కార్యకర్తలను ఆదుకుంటాం



**ప్రజాపక్షం/మంగపేట:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి సీతక్క అండతో ఆపన్న సమయంలో వారికి అండగా ఉంటామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. శనివారం అకినేపల్లి మల్లారం గ్రామ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన నాగుల ఆదెమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబం ఆర్థికంగా అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న నాసిరెడ్డి, సాంబశివరెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు దూలిపాల బాలకృష్ణతో కలిసి నాగుల ఆదెమ్మ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆదెమ్మ దశదిన కార్యక్రమం ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంత్రి సీతక్క సహకారంతో బాధితురాలి కుమారుడు నాగుల రాంబాబు కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మానాన్ని సాంబశివరెడ్డి పరిశీలించారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సాంబశివరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుల రాంబాబు నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి, నాగిరెడ్డి, తొండపు సంజీవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మోహినుద్దీన్, చెట్టుపల్లి రాజు, రవి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ సంసృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి కొనియాడారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా భూపాల పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు హాజరయ్యారు. మహిళల సృజనా త్మకత, మన సంసృతి ఉట్టిపడేలా ఎంతో అద్భుతంగా ముగ్గులు వేశారన్నారు. ఓజ్జపల్లి సుమలత మొదటి బహుమతి రూ.5016, తోట సిరివల్లి రెండవ బహుమతి రూ.3016, సిహెచ్ తిరుపతి మూడవ బహుమతి రూ.2016 లను గెలుచుకున్నారు. అదే విధంగా మొదటి ఐదుగురు దివ్య, మల్లీశ్వరి, శైలజ, రమ్య, స్వర్ణలత లు కన్సలేషన్ ప్రైజ్ రూ.1000/ చొప్పున గెలుపొందగా పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విచక్షణ కోల్పోయి శ్రీధర్ బాబుపై విమర్శలు సరికాదు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** బిసి యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకృష్ణయ్య విచక్షణ కోల్పోయి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై విమర్శలు చేస్తున్నాడని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,సీనియర్ నాయకులు రామారావు,వామన్ రావు అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిస్థితులపై అవగాహన ఉండి మాట్లాడాలని హితవు పలికారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకున్న సర్టిఫికెట్ విషయంలో బిసి నాయకునిగా జిల్లా కలెక్టర్‌కు రిప్రజంటేషన్ ఇవ్వాలి కాని ఐదు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి రెండు సార్లు రాష్ట్రంలో మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబును విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.శ్రీధర్ బాబుపై తప్పుడు ఆరోపణలు చేస్తే పెద్ద నాయకున్ని అవుతాననుకుంటే అది పొరపాటౌతుందని అన్నారు.తానొక్కడినే బీసీ నాయకున్ని అంటూ బీసీల మీద ప్రేమ ఉన్నట్లు మాట్లాడడంపై ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్షాద్, వార్డు సభ్యులు అస్రార్ ఖురేషి,నయ్యూమొద్దీన్, మహ్మద్, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్, నాయకులు వరప్రసాద్, లేతకరి రాజబాపు,నెన్నెల గట్టయ్య, శంకర్, కోట సమ్మయ్య,దాగం సంతోష్,కోట సమ్మయ్య, నాగరాజు, శంకర్, నెన్నెల గట్టయ్య,కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** తమ్మడపల్లి జి గ్రామ సీపీఐ నూతన గ్రామ కమిటీ ఎన్నికోవడం జరిగింది. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎండీ యాకూబ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జువారి రమేష్ పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కార్యదర్శిగా సుధాకర్, సహాయ కార్యదర్శిగా విష్ణుతోపాటు కార్యవర్గసభ్యులుగా ఎండీ నుర్నిషా, ఎల్లయ్య, పెద్దరాములు, అజయ్, పాషా, శోభతోపాటు 11 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య, చంద్రమౌళి, రజియా, యాకూబ్, ధనలక్ష్మి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో సందడిగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**ప్రజాపక్షం/భూపాల-పల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఆక్సర్డ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్య ఆధ్వర్యంలో ఈ వేడుకలను శనివారం నిర్వహించారు. భోగిమంటలు వేసి గంగిరెద్దుతో విన్యాసాలు చేయక విద్యార్థినీ విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. అలాగే వివిధ రకాల వేషాధారణలతో పలువురు చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. భోగి పూలు, రేగి పండ్లు ఇతరత్రా వాటిని చిన్నారుల పై చల్లుతూ సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. సంసృతి సాంప్రదాయాల్ని చిన్నారులకు తెలియపరచాలని ఉద్దేశంతో ముందస్తు ఈ సంక్రాంతి వేడుకలను నిర్వహించుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత కరణ్ తెలిపారు.

## సంక్రాంతి పండగ వేల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రానున్న సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లోఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలోభద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. సంక్రాంతి పండుగల సమయంలో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు ఎప్పు డూ అందుబా టులో ఉంటుందని, ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు.

## వరంగల్‌లో జరిగే ఒసి సింహగర్జన విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** అగ్రవర్ణాల హక్కుల సాధన కోసం వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఓసీ సింహగర్జన భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగు నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బచ్చన్నపేటలో రెడ్డి సంఘం కమిటీ హాల్‌లో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సింహగర్జనకు ఓసీ ప్రజలు, మేధావులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ట్రెజరర్ నర్సిరెడ్డి, యాకం రెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, రాజయ్య, సుధాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం



ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మండలం ముదిగొండ గ్రామంలో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ మమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడ దూడలు పుట్టేలా లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సీమెన్ అందుబాటులో ఉందని, దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. శిబిరంలో డాక్టర్ మమత వైద్య పరీక్షలు నిర్వహించి పశువుల యజమానులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మొత్తం 73 పశువులు శిబిరానికి రాగా, వాటిలో 38 ఎదకురాని పశువులకు, 28 దూడలకు నట్టల నివారణ మందులు, 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ కె రఘువీర్, గోపాలమిత్రులు రావుల రాజు, ఎస్ రామరాజు, ఎన్ భిక్షపతి పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. గ్రామ పాడి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

## సంక్రాంతి సంబరాలు

ప్రజాపక్షం/రాయపర్తి : మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థుల తల్లులకు, విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి మొరిపిరాల గ్రామానికి చెందిన ప్రవళిక, రెండవ బహుమతి కాట్రపలి గ్రామానికి చెందిన స్రవంతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ వేషాలతో ఆటపాటలతో భోగిమంటలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సోమన్న, పాఠశాల కరస్పాండెంట్ శిబూ పాల్, విద్యార్థులకు తల్లిదండ్రులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె వెంకట్‌రెడ్డి, పి రవీనా రాజ్, ఆర్ సుధాకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ కె ప్రవీణ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎం హరిబాబు, జి ప్రసాద్, ఎం దుర్గా ప్రసాద్, రమేష్, ఎం మోతిలాల్, సరిత, సుజాత, సరస్వతి, రిజ్వానా, అశ్వితి, రవళి, స్వాతి పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ



ప్రజాపక్షం/రాయపర్తి : మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్‌లో శ్రీ వెంకటరమణ ఏజెన్సీ 2026 నూతన క్యాలెండర్, డైరీను శనివారం స్థానిక ఎస్ఐ ముత్యం రాజేందర్, సర్పంచ్‌గారె సహేంద్ర భిక్షపతి ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీ వెంకటరమణ ఏజెన్సీ నిర్వాహకుడు ఉల్లెంగుల వెంకట్, గారె శ్రీనివాస్, ఐత మల్లేష్ పాల్గొన్నారు.

# యువత చెడుకు దూరంగా ఉండాలి



ప్రజాపక్షం/నర్సంపేట : యువత చెడు అలవాటుకు దూరంగా ఉండాలని నర్సంపేట ఎస్ఐ అరుణ్ కుమార్ అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం నిర్వహిస్తు న్న సీజన్ 7క్రికెట్ టోర్నమెంట్ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు కొమ్ముక రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి లక్ష్మి చిరంజీవి నర్సంపేట ఎస్సై అరుణ్ కుమార్ , ఉప సర్పంచ్ రవికుమార్, గౌరవ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ వివిధ గ్రామాలలో క్రీడాకారులు ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని క్రికెట్ నైపుణ్యతను ప్రదర్శించాలని, యువత చెడు అలవాటుకు దూరంగా ఉండాలని, క్రీడాకారులు మానసికంగా ఉల్లాసానికి, శరీరక దృఢత్వానికి ప్రతికలుగా క్రమశిక్షణతో కూడిన, అనుగుణంగా ఉంటూ చదువులు కూడా పోటీతత్వంతో చదువుకుంటూ భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి గ్రామ అభివృద్ధికి దేశాభివృద్ధికి తోడ్పడుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు చేరాలు, హరిప్రసా ద్, మల్లయ్య, గ్రామ శ్రీనివాస్, యూత్ సభ్యులు క్రాం తి కుమార్, రాజు విజయ్, రమేష్, సచిన్, సుమంత్, అభిలాష్, కిషోర్, పాల్సన్ వంశీపాల్గొన్నారు.

# ప్రణాళికా బద్ధంగా గంగా గార్డెన్ అభివృద్ధి

ట్రస్టు చైర్మన్ డాక్టర్ సనత్ కుమార్



ప్రజాపక్షం/ఖిలావరంగల్ : నగరంలోని ల్యాండ్ మార్క్ హోటల్‌లో వరంగల్ జిల్లా గంగపుత్ర ట్రస్టు చైర్మన్ డాక్టర్ టి సనత్ కుమార్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు పాక ఓం ప్రకాష్, కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు, వరంగల్ పట్టణ అధ్యక్షులు తత్తరి లక్ష్మణ్ హాజరు కాగా, ఈ సమావేశంలో గంగా గార్డెన్ అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణ, ట్రస్టు కమిటీ నియామకం తదితర అంశాలను విస్తృత స్థాయిలో చర్చించారు. అనంతరం ఈ సమావేశంలో గంగపుత్ర ట్రస్టుకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్టు వైస్ చైర్మన్‌గా డాక్టర్ పిల్లి సాంబశివరావు, కార్యదర్శిగా చెరుకు సత్యం, జాయింట్ సెక్రటరీగా గుంటి కొమురెల్లి, జాయింట్ సెక్రటరీ టూగా దగ్గుల శంకర్, కోశాధికారిగా పద్మ మహిపాల్, కార్యవర్గ సభ్యులుగా పాక ఓం ప్రకాష్, పాక వెంకటేశ్వర్లు, పిండి విజయకుమార్, తత్తరి రాజానంద్, తత్తరి లక్ష్మణ్, కుర్న వెంకటేశ్వర్లు, ఎన్ విజయ్ కుమార్, ఆర్ లక్ష్మణ్ సుధాకర్, డాక్టర్ పొక్కుల ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. అడ్వైజరీ కమిటీకి గోపు సుధాకర్, టి హనుమంతు, పిండి బాబన్న, పాల్గొన్నారు.

# ఉర్సు, దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతంలో ఉన్న ఉర్సు దర్గా హజరత్ మాషూక్ ఎ రబ్బాని 470వ దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ షా జమాలుద్దీన్(ఖాళీద్ పాషా) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దర్గా వద్ద గల తన నివాసంలో ఉత్సవాల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం పీఠాధిపతి మాట్లాడుతూ జనవరి 11వ తేదీ సాయంత్రం 5గంటలకు దర్గా పీఠాధిపతి నివాసంలో ఫాతిమాతో ఉరుఫ్ ఉత్సవాలు ప్రారంభమవుతాయని 12వ తేదీన రాత్రి 9గంటలకు సందల్ సాని, ప్రత్యేక వేడుకలు నిర్వహించనున్నారు. 13వ తేదీన ఖురాన్ పఠనం అనంతరం హజ్రత్ సయ్యద్ షా హైదర్ ఇల్లాలుద్దీన్ ఖాద్రి జిలానీకి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా వివిధ దేశాల నుండి సుమారు 10 లక్షల మది భక్తులు హాజరవుతారని తెలిపారు. కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖలతో పాటు జిల్లా అధికారులు సమన్వయంతో అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హజరత్ మాషూక్ ఎ రబ్బాని 470వ దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి సయ్యద్ షా జమాలుద్దీన్(ఖాళీద్ పాషా) సయ్యద్ షా మోహిన్ ఉద్దీన్ హైమద్, భకతియార్ కదిరి(హసీబ్ పాషా) స్థానిక కార్పొరేటర్ల రవి పాల్గొన్నారు.

# విజ్‌డమ్ ప్రీ-స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాపక్షం/నర్సంపేట : సంక్రాంతి పండుగ సందర్భంగా విజ్ డమ్ ప్రీ స్కూల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తెలుగు సంస్కృతి ఉట్టిపడే విధంగా దాని కనుగుణంగా చక్కని వేషధారణతో అలంకరించుకొని ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా చిన్నారులు ధరించిన దుస్తులు, వేసిన ముగ్గులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది ఆధ్యాత్మికత, కుటుంబం, సంస్కృతిని కలిపే గొప్ప పండుగని, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు, ముగ్గులు, భోగి మంటలు, దూడూ బసవన్నల సందడి, వాటి సంప్రదాయాలతో ఈ పండుగ కళకళలాడుతుందని, ఉమ్మడి కుటుంబాల స్ఫూర్తిని, ఆత్మీయతను పెంపొందిస్తుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చే సమయం కావడంతో రైతులకు ఇది ఆనందాన్ని, సంపాదనను తెస్తుందని అందుకే అందరూ దీనిని పంటల పండుగ అని అంటారని పేర్కొన్నారు. చెడును విడిచిపెట్టి, మంచిని ఆహ్వానించడం, కొత్త శక్తితో ఉత్సాహంగా జీవించడం, దానధర్మాలు చేయడం, సంప్రదాయాలను పాటించడం ఈ పండుగ ముఖ్యాంశమని అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత రాణి, దివ్య, మాధవి, రాధిక, స్వాతి, అఖిల, సౌజన్య, రవళి, సుజాత, రజనీ కుమారి, కళ్యాణి, శ్రీలత, భద్రయ్య లతోపాటు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి బిఆర్ఎస్ అండగా ఉంటుంది



మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

ప్రజాపక్షం/నల్లబెల్లి : సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరుపున పోటీ చేసి ఓటమి చెందిన సర్పంచ్ అభ్యర్థులు అధైర్యపడవద్దని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు ఓదార్చారు. శనివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లిలో గోనె శ్రీదేవి, మామిండ్ల వీరయ్యపల్లి యారా మధుకర్ సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి పాలు కాగా వారి స్వగృహం లకు వెళ్లి పెద్ది సుదర్శన్ రెడ్డి గారు ఓదార్చారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి పాలైన మాత్రాన కుంగి పోవద్దన్నారు. ఓడిపోయిన అభ్యర్థులకు రాజకీయాల్లో మళ్ళీ అవకాశాలు వస్తాయని ఎవరు అధైర్యపడవద్దన్నారు. అందరిని నేను కాపాడుకుంటానని, పార్టీ ఎప్పుడు అందరికీ అండగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాని, ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, పార్టీ సీనియర్ నాయకులు, నూతనంగా ఎన్నికయిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత

ప్రజాపక్షం/చెన్నారావుపేట : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతనాన్ని గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ నాయక్ అన్నారు. శనివారం అక్మల్ చెడ గ్రామంలోని కట్టయ్య పెల్లె లో సిసి రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలను, పేరుకు పోయిన చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బంది చేత తొలగించారు. నీరు నిల్వ ఉండకుండ సిసి రోడ్డుకు ఇరువైపులా కాలువ తీయించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని వారు అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది జిపి ట్రాక్టర్ ని తీసుకొచ్చి చెత్తను సేకరిస్తారని సిబ్బందికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను, సీనియర్ నాయకుడు గంట వీరన్న, వార్డు సభ్యులు కోరె మల్లయ్య, కోరె ప్రమీల, సిబ్బంది మేడి ఎల్లగౌడ్, బోనగిరి కొమ్మాలు, గుగులోత్ బానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముగ్గుల పోటీలు



ప్రజాపక్షం/ఖిలావరంగల్ : వరంగల్ కరీమాబాద్ ప్రాంతంలో గల న్యూ కొటిల్యాన్ సెయింట్ ఆమెన్ హైస్కూల్‌లో విద్యార్థినిలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత అధ్యక్షతన పాఠశాల ఆవరణలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్య అతిథి శ్రీధర్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన ముంగిట్లో ముగ్గులతో అలంకరించి గొబ్బెమ్మలతో అలంకరించడం వలన సంస్కృతి సాంప్రదాయాలను మన భావి భారత పిల్లలకు పరిచయం చేసినట్లు అవుతుందన్నారు. సబిత మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే తరుణమే సంక్రాంతి అన్నారు. సంక్రాంతి ముంగిళ్లలో ఉంచే గొబ్బెమ్మలు, పూజా ద్రవ్యాలు పలు వ్యాధుల నుండి రక్షణను కలిగిస్తాయన్నారు. ఆయా కాలాలలో వచ్చే వ్యాధుల నుండి శారీరక రుగ్మతల నుండి రక్షించుకునే నేపథ్యమే సంక్రాంతి పిండి వంటలు అని అన్నారు. పండగలను భవిష్యత్తు తరాలకు అందిస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో ముగ్గుల పోటీ నిర్వహించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. 125 మంది విద్యార్థినిలు 6వ తరగతి నుండి 10 తరగతి వరకు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని అన్నారు.

# పేదల కడుపునింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర

కాంగ్రెస్‌కు ప్రజలు అండగా నిలువాలని విజ్ఞప్తి

-డిసిసి అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డి




**ప్రజాపక్షం/సిద్ధిపేట:**పేదలకు కడుపునింపుతున్న మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డి ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని మహాత్మగాంధీ పేరును తొలగించి జీరామ్‌జీగా మార్చిందన్నారు. పేదల కడుపు కొట్టి ఆదాని, అంబానీల కడుపు నింపటానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు సూర్యవర్మ, పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, నరుకుల శివప్ప కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం అప్పటి ప్రధాని స్వర్గీయ మన్మోహన్‌సింగ్, కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియాగాంధీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి కల్పించటానికి మహాత్మగాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు వారి,వారి గ్రామాల్లోనే ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన మహాత్మగాంధీ జాతీయ ఉపాధి పథకం పేరుమార్చటం సరికాదని మండిపడ్డారు. వారి సొంత గ్రామాల్లోనే ఈజీఎస్ ద్వారా నిరుపేదలకు వందరోజులు పనికల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు ఏంతో మేలుచేస్తుంటే అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి సర్కార్ కంకణం కట్టుకుందన్నారు. ఈజీఎస్ పథకంలో మహాత్మగాంధీ పేరు తీసివేసినంత మాత్రాన ప్రజలు గాంధీ పేరు మర్చిపోతారని పేర్కొన్నారు. మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చి జీరాం జీ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ ఈనెల 20 నుండి ఏఐసిసి, పిసిసి పిలుపు మేరకు ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు,గ్రామాస్తులతో కలసి ర్యాలీలు, ధర్నాలు నిర్వహించటంతో పాటు సంతకాల సేకరణ వంటి నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఉపాధి హామీ పథకంలో 61 శాతం మహిళలకు, రైతులకు పెద్ద పీట వేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా లబ్దిపొందిన ప్రజలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 9873010606 కు మిస్ కాల్ చేసిన నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా నిలుస్తుందన్నారు. జీరామ్‌జీ పథకంలో నిధులకు 60 శాతానికి కుదించిందన్నారు. అన్ని రాష్ట్రాలు ఈ పతకాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా లేరన్నారు.పరోక్షంగా ఈ పథకాన్ని తొలగించేందుకు బిజెపి సర్కార్ కుట్ర చేస్తుందని విమర్శించారు. మహాత్మగాంధీ ఉపాధిహామీ పథకాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమానికి ప్రజల అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో కాంగ్రెస్ నాయకులు మార్క సతీష్. సిహెచ్ తిరుపతిరెడ్డి, చంద్రశేఖరచారి, రేణుక. బంక చిరంజీవి, తప్పెట శంకర్, గజ్జేల సాయి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# జూదం ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

**ప్రజాపక్షం/పాపన్నపేట:**జూదం ఆడుతున్న వారిని పట్టుకుని రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఆదేశాల ప్రకారం, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి బృందం మండల పరిధిలోని కోత్తపల్లి గ్రామ శివారు లోగల అనంతపద్మనాభ స్వామి దేవాలయం సమీపంలో అక్రమంగా హెడ్ అండ్ టెయిల్ జూదం ఆడుతున్న వారిపై ఆకస్మిక దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారిలో అరిగెల్ల చిన్ని, బందెల గోపాల్, ఉప్పరి వీరేశం, ఉప్పరి రమేష్, సాలె రాములు, నాగజోలా రమేష్.లు ఉన్నారు. వీరి నుండి రూ.31,433/ నగదు 05 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి



**ప్రజాపక్షం/చెన్నారావుపేట:**క్రీడలు క్రీడాకారుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని చెన్నారావుపేట, పాత మగ్దుంపురం గ్రామాల సర్పంచులు కంది శ్వేత కృష్ణ చైతన్య, ననుమాస కర్ణాకర్ గౌడ్ అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ మోడల్ హైస్కూల్లో చెన్నారావుపేట యూత్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పిట్టల విజయ జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపుగా 30కి పైగా వివిధ గ్రామాలకు చెందిన టీంలు ఈ టోర్నమెంట్స్ లో తలపడుతున్నాయి. ఈపోటీలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమన్నారు. క్రీడాకారులు ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా క్రీడాకారులకు టీ షర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో కుసుమ నరేందర్, పిట్టల కుమారస్వామి, దుడ్డే వికాస్, డ్యాగల సాయిరాజ్, కుమార్, వార్డు సభ్యులు లక్కరాజు, మూడు రమేష్, యూత్ సభ్యులు కుశాల్, సందీప్,అనిల్, ధీరజ్, సాయి వరుణ్, శరత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/బెజ్జంకి:**ఉరి వేసుకోని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాందిలి జటారామ్ (38) ఇరవై సంవత్సరాల క్రితం రాజస్థాన్ నుండి బ్రతుకుదెరువు కోసం తెలంగాణ వచ్చి స్థిరపడ్డాడు.ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని స్వీట్ హౌజ్‌లో పని చేస్తున్నాడు.గత కొద్ది రోజుల క్రితం భార్యభర్తల మధ్య గొడవలు కావడంతో భార్య రాజస్థాన్‌కు వెళ్ళిపోయింది.అప్పటి నుండి ఒంటరిగా ఉంటూ మద్యానికి బానిసై భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చేంది బెజ్జంకి గ్రామ శివారులోని ఊర చెరువు వద్ద చెట్టుకు ఉరి వేసుకోని మృతి చెందాడు.మృతుడి తల్లి కాందిలి రాధాదేవి ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.సౌజన్య తెలిపారుతెలిపారు.

# ఎన్‌హెచ్ -65పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం




**ప్రజాపక్షం/సంగారెడ్డి:**జాతీయ రహదారి భద్రతా మసోత్సవంలో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ రహదారి 65 పై ద్విచక్ర నాలుగు చక్రాల వాహనదారులు కోసం విస్తృత స్థాయిల రోడ్డు భద్ధతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదాలు తప్పని సరిగా పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ నిబంధనలు ప్రాదాన్యతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా హెల్మెట్ సిటుబెల్ట్ వినియోగం వేగ నియంత్రణ ,మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగ వివరించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా వాహనదాలకు ప్లియర్లు ,స్టిక్కర్లు, పంపిణి చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు ,ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో రిప్లిక్టివ్ అమర్చారు. ఇది రోడ్డు ప్రమాదాలను నివారించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి నరేందర్ పాల్గొని రోడ్డు భద్రతకు సంబంధించిన విలువైన సూచనలు అందించారు. డిటీపీఎల్ సిబ్బంది సమన్వయంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలుస్తుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని డిటీపీఎల్ ప్రతినిదులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిటిపిఎల్ మేనేజర్లు విజయేందర్ రెడ్డి, నాగరాజు, సిద్దూ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రిడాలతోనే మానసిక ఉల్లాసం: సిఐ రేణుక

**ప్రజాపక్షం/రేగోడ్:** మాజీ సర్పంచ్ చెన్నయ్యగారి నర్సింలు స్మారకార్ధం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శనివారం రేగోడ్ లో అట్టహాసంగా ప్రరంభమైంది చెన్నైగారి చక్రపాణి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను అల్లాదుర్గం సిఐ రేణుక ప్రారంభించారు అనంతరం సిఐ రేణుక మాట్లాడుతూక్రిడాలతోనే మానసిక ఉల్లాసం కలిగిస్తుందని అన్నారు ఈ టోర్నమెంట్ దాదాపు 50 టీమ్‌లు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా బద్రారెడ్డి సంగమేశ్వర్ మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్ మాజీ ఎపీటీసీలు నరేందర్ మాజీ చెన్నయ్యగారి జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని కలిసిన అసిస్టెంట్ కమీషనర్



**ప్రజాపక్షం/పటాన్‌చెరువు:**ఆర్సిపురం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ కుమార్ శుక్రవారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈయన ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛమందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సిఐ వినాయక్డ్, ట్రాపిక్, సిఐ లాలు, పాల్గొన్నారు.

# కవ్వంపల్లికి కాంగ్రెస్ శ్రేణుల ఘనస్వాగతం



**ప్రజాపక్షం/బెజ్జంకి:**మానకొండూర్ నియోజకవర్గ ఎంఎల్‌ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎస్‌సి సెల్ చైర్మెన్‌గా నియామకమై మొదటి సారి హైదరాబాద్ నుండి కరీంనగర్ వస్తున్న సంధర్భంగా శనివారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంఎల్‌ఏను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి గజమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ దళితుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని నాటి ఇంధిరా హయం నుండే కాంగ్రెస్ పార్టీ దళితుల సంక్షేమనికి పాటుపడుతూ వస్తుందని అన్నారు.దళితులకు,భూమి లేని నిరుపేదలకు భూములను పంచిన చరిత్ర కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని స్పష్టం చేశారు.అదే విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర చైర్మెన్‌గా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ,ఆయా గ్రామాల సర్పంచ్‌లు గూడెల్లి శ్రీకాంత్,పులి రమేష్ గౌడ్,గండికోట సురేష్,నాయకులు బైర సంతోష్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,పులి సంతోష్ గౌడ్,అక్కవేణి పోచయ్య,జెల్ల ప్రభాకర్,గాజె శ్రీనివాస్,చెప్యాల శ్రీనివాస్,పోతిరెడ్డి మధుసుదన్ రెడ్డి,ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారితకోసం ఇందిరమ్మ చీరలు

**ప్రజాపక్షం/శివ్వంపేట:** ప్రజాప్రభుత్వంలో మహిళలను గౌరవించాలనే ఒక మంచి ఉద్దేశ్యంతో కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మచీరలను అందిస్తుందని కొంతాన్‌పల్లి సర్పంచ్ విజయవెంకటరాంరెడ్డి అన్నారు. పీఏసీఎస్ తాజా మాజీ చైర్మన్ వెంకటాంరెడ్డితో కలసి గ్రామంలోని మహిళలకు శనివారం ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా విజయవెంకటరాంరెడ్డి మాట్లాడుతూ మహిళ సాధికారత కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందిస్తుందని మహిళలంతా కూడా కాంగ్రెస్ సర్కార్‌కు అండగా నిలబడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం కుమార్, ఆకుల బాగయ్య, గుణాల రాములు, వడ్ల లక్ష్మ ణ్, కుల్ల వెంకటేశ్, కాలకంటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం ఎన్నికపై హర్షం

**ప్రజాపక్షం/రేగోడ్:**సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా పర్వీన్ సుల్తానా చోటుమియా ఎన్నికపై జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోలీస్ కృష్ణ హర్షం వ్యక్తం చేశారు శనివారం రేగోడ్ లో చోటుమియాను సన్మానం చేశారు సర్పంచుల ఫోరం మండల కేంద్రానికి రావడం ఎంతో సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

# మెరీడియన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మెరీడియన్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ పాఠశాల మైదానంలో విద్యార్థులు అందమైన రంగువల్లులతో ప్రాంగణమంతా అలంకరించారు. కోడిపందాలు,గంగిరెద్దుల సెట్టింగులతో గ్రామీణ వాతావరణాన్ని పాఠశాలకు తీసుకొచ్చినట్లు కొత్త శోభ సంతరించుకుంది. సంక్రాంతి పండుగ నృత్యాలు,హరిదాసులు,భోగి మంటలు,కోలాటంతో పాఠశాల మైదానం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్‌లు దేవేందర్‌రెడ్డి,రాజావెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయాలనే దృక్పధంలో పాఠశాలలో పండుగలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ రాజేందర్‌రెడ్డి, సౌజన్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నిజాంపేట్:**మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలను మండల కేంద్రం లోని ఎల్లమ్మ గుడి వద్ద కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంతరావు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, ఆ ఎల్లమ్మతల్లిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మన మల్లేశం,ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సూరా రాములు, కాంగ్రెస్ నాయకులు పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు సొమ్మ బాబు, ఎండి.నజీరుద్దీన్, చింతల స్వామి, కొమ్మాట సుధాకర్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మల్లారెడ్డిపల్లిలో గజ్వేల్:**జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మల్లారెడ్డిపల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, నాయకులు ఇక్బాల్ భాయ్, జానీ భాయ్, సాయి కుమార్, జనార్ధన్ రెడ్డి, పిట్లకృష్ణ, మహేష్, నాగరాజు, సల్మాన్, మహబూబ్, నందకుమార్, కరుణాకర్ రెడ్డి, ప్రభుదాస్, నరేష్, కార్తీక్, వెంకటేష్, వంశీ, భాస్కర్, ప్రశాంత్, స్వామి, శ్రీకాంత్, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్:మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం లోని తన స్వంత గ్రామమైన కొర్విపల్లి గ్రామంలో 60 వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆయన తో పాటు ఆయన కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన వేద పండితులు, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు వేల సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు మైనంపల్లి కామెంట్స్ నేను గత 15 సంవత్సరాలలుగా బర్థ్ డే లు జరుపుకోలేదు. ఈ కార్యక్రమంలో నల్గొండ గాయకులు గద్దర్ గుమ్మడి నరసయ్య, పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఆవుల గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు నూతన సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**శివ్వంపేట :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మైనంపల్లి జన్మధిన వేడుకలకు శివ్వంపేట మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ప్రముఖ సంఘ సేవకులు, ఈ సందర్భంగా కొడకంచి శ్రీనివాస్గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అందరికి అన్నలాగా వ్యవహరిస్తూనే కార్యకర్తల అపదలో అండగా నిలిచే రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి తండా సర్పంచ్ ధనావత్ లక్ష్మి గేమ్సింగ్నాయక్, కంది అశోక్, సింగిరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేట:**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత సన్నిధిలో శనివారం ఘనంగా నిర్వహించగా మండల కేంద్రమైన పాపన్నపేటలో సర్పంచ్ లింగంపేట పావని నరేందర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఏడుపాయల్లో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేరుమీద వనదుర్గా మాతకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేసి హన్మంతరావు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, మరెన్నో ఉన్నతమైన పదవులు వచ్చేలా దీవించాలని అమ్మవారిని మొక్కుకొని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, మాజీ జెడ్పిటిసి మల్లప్ప, రాజశేఖర్, ఆకుల శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మితే చర్యలు తప్పవు ఎస్ఐ



**ప్రజాపక్షం/రేగోడ్:**మండల కేంద్రంలోని ఆయా గ్రామాలో ప్రమాదకరమైన చైనామాంజ అమ్మితే చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు రేగోడ్ లోని దుకాణాలను పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు చైనా మాంజ దారాలతో పిల్లలకు ప్రమాదమని వాటిని అమ్మితే చర్యలు తప్పవని అన్నారు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రేగోడ్ గాందీ చౌక్ వద్ద వాహదారులకు ట్రాఫిక్ నిబంధనలు సూచించారు అతి వేగం రాంగ్ రూట్ మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

**ప్రజాపక్షం/గజ్వేల్:**అడవుల సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యపడుతుందని గజ్వేల్ అటవీ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. అడవులకు నిప్పు, సంరక్షణపై శనివారం కోమటి బండతో పాటు వివిధ గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణపై యువత, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండి వాటి సంరక్షణకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా వివిధ కారణాలతో అడవులకు నిప్పు పెడుతుండగా, అది ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని హెచ్చరిస్తూ అడవుల్లో నివసించే జంతుజాలం, పశుపక్షాదులు, క్రిమి కీటకాదులు మృత్యువాత పడనున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అడవుల్లో సంఘవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వొద్దని చెప్పారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వాతావరణం కోసం పర్యావరణం కాపాడుకుందామని, సంక్రాంతి పండగ సందర్భంగా కైట్ పండుగలో నిషేధిత మాంజా వినియోగించొద్దని స్పష్టం చేశారు. అడవుల్లో మంటలు వ్యాపించకుండా ఫైర్ లైన్లు ఏర్పాటు చేస్తుండగా, అగ్ని ప్రమాదాలపై సమాచారం ఇవ్వాలని అన్నారు. అటవీ ప్రాంతాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆడువులను సంరక్షిస్తూ వాటి పెంపుదలకు సహకరించాలని, అడవుల సమీప గ్రామాల ప్రజలు చెత్తాచెదారానికి నిప్పు పెట్టొద్దని, బీడీలు, సిగరెట్లు ఆర్పకుండా అడవుల్లో వేయొద్దని వివరించారు.





## వంగ రాజేశ్వర్‌రెడ్డిని ఆహ్వానించిన జాతర కమిటీ



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో ఈ నెల 17 నుండి 21వరకు జరుగు శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహా స్వామి క్షేత్రంలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించబడే పుల్లూరు బండ జాతర మహోత్సవానికి ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డిని గ్రామ పెద్దలు,ఆలయ కమిటి సభ్యులు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత వెంకట్ యాదవ్,ఉపసర్పంచ్ ఒగ్గు రాజేష్, వార్డు మెంబర్‌లు యోగేష్‌కుమార్, నాగరాజ్, శ్రీనివాస్, యాదగిరి, శంకర్, వైకుంతం తదితరులు పాల్గోన్నారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కాలనీ వాసుల ఆందోళన

**ప్రజాపక్షం/పటాన్‌చెరువు:**ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధి లోని పార్వతిపురం సర్వే నెంబర్లు 162 నుండి 181 వరకు ఉన్న లేఅవుట్‌లో 25 అడుగుల వెడల్పు రోడ్డును కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినట్లు బయటపడింది. లే అవుట్‌లో ప్రజల సౌకర్థ్యం వదిలిన ప్రధాన రహదారి ని ఇళ్ల నిర్మాణాలకు వినియోగించడంతో కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్వతిపురం కాలనీ వాసుల సమాచారం మేరకు ఈ ఘటన ఎనిదేళ్ల క్రితమే ప్రారంభమైందని ఆ సమయంలో ఈ ప్రాంతం గ్రామ పంచాయితీ అదికారులు ,ఇప్పుడు మున్సిఫల్ అదికారులు కూడా దీనిపై చర్యలు తీసుకోక పోవడం వలన రోడ్డు పూర్తిగా మూసుకుపోయిందని ప్రజలు రోజు వారీ రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ ,అగ్నిమాపక వాహనాలు వంటి వాహనాలు కూడా కాలనీలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అదికారులకు కూడా వినతులు ఇచ్చినా ఫలితం కనిపించడలేదని చెప్పారు. ప్రజల సౌకర్యం కోసం లే అవుట్ ప్లాన్ ప్రకారం రోడ్డు పునరుద్దరణ చేయాలని అక్రమణలను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.స్థానికులు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన తరువాతనైన అధికారులు లేఅవుట్ రోడ్డులను తనిఖీ చేసి చట్టవిరుద్ద నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని లేదంటే కాలనీ జీవనం దిక్కుమాలినదైపోతుందని అవేధన వ్యక్తం చేశారు.





## కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవా చేస్తా

**ప్రజాపక్షం/మెదక్ :**కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవా చేస్తానని, మెదక్ నియోజకవంర్గ,జిల్లా ప్రజలు నాకు,నా కుమారుడు ఎమ్మెల్యే రోహిత్ రావుకు, నా కుటుంబానికి అందిస్తున్న ఆదరాభిమానాలు, ప్రేమ అనురాగలను, సహకారాలను జీవితంలో ఎప్పటికీ మరువలేనివని మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు తెలిపారు.శనివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు 60వ పుట్టినరోజు సందర్భంగా శంకరంపేట్ మండలం కొరవిపల్లి లో ఎమ్మెల్యే రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు కేక్ కట్ చేశారు. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నేతలు హన్మంతరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తాన్నారు. మెదక్ ప్రజల ప్రేమానురాగాలు, ఆదారభిమానం మరువలేనివన్నారు. మెదక్ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జన్మదిన వేడుకలకు రచయిత,సింగర్ నల్గొండ గద్దర్ గుమ్మడి నరసన్న పాడిన పాటలు

## పండగ సందర్భంగా క్రికెట్ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/కొల్చారం:**సంక్రాంతి సంబరాలలో భాగంగా ప్రతి సంవత్సరం గ్రామంలో యువకులు అందరూ కలిసికట్టుగా ఉత్సాహంగా జరుపుకోవాలని సంకల్పంతో గ్రామస్థాయిలో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని యూత్ ఐకాన్ గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ లా ఫోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పైతర గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండగ వేళలో యువకులు, గ్రామస్తులు సంతోషంగా పండగ జరుపుకోవాలని గ్రామంలోని పెద్దలు యువకులు రాజకీయాలకతీతంగా ఈ ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ మెమెంటోలను అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, వార్డ్ సభ్యులు రాజా గౌడ్, పోచయ్య, యాదయ్య, భూమేష్, పెంటయ్య, శంకరయ్య, మాజీ ఎంపిటిసి చంద్ర శేఖర్ రెడ్డి, ఆరట్ల ఎల్లయ్య, మాజీ సర్పంచులు మురళి గౌడ్, వెల్మకన్నె ఎల్లేశం, మాజీ వార్డ్ మెంబర్స్ 4 జట్ల స్పాన్సర్స్ సోమన్న గారి సమరసింహారెడ్డి, వెల్మకన్నె ఎల్లేశం, పుట్టి శివకుమార్ , కుసంగి ప్రభాకర్, ఆర్గనైజర్స్ మరియు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, పార్టీ నాయకులు మహిపల్ రెడ్డి, రాజిరెడ్డి, అరునార్తి వెంకటరమణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరేశం, బోజ్జ పవన్, ఉప్పల రాజేష్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థికభారాన్ని తగ్గించే పథకాలకు తూట్లు..

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లా:** బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాలుగా పేదలకు ఉపాధి ఆర్థికభారాన్ని తగ్గించే పథకాలకు తూట్లుపొడిచే విధంగా మారుస్తున్నారని రాజన్నసిరిసిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం రక్షణ పోరాటం పేరుతో కరపత్రాలు ఆవిష్కరించారు. గ్రామాలలో పర్యటన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ పథకం పేరును విబిజిరాంజి అనే విధంగా మార్చారంటూ ఈ పథకం ద్వారా మార్పులు చేశారని మండిపడ్డారు.100శాతం కేంద్ర ప్రభుత్వ నిధులల్లో 60శాతం మాత్రమే కేంద్రం భరించేలా పథకాన్ని రూపొందించడం దుర్మార్గం అన్నారు. విజిబిరాంజి పేరును ఉపసంహరించుకోవాలని, చట్టాన్ని ఇంతకు ముందు ఉన్నట్లు యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# పుల్లూరు బండ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట:** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సిద్దిపేట పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మి నర్సింహస్వామి క్షేత్రం లో ఈనెల 17 నుండి 21 వరకు జరిగే జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని మాజీ మంత్రి హరీష్‌రావు సూచించారు. పుల్లూరు బండ జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రాలను,గోడ పత్రాలను హరీష్‌రావు ఆవిష్కరించారు. పుల్లురు గ్రామపంచాయతీ పాలక వర్గం,గ్రామ పెద్దలు దేవాలయ వంశ పారంపర్య ఆర్చకులు ఎమ్మెల్యే హరీష్‌రావును కలసి ఆహ్వాన పత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సిద్ధిపేట నియోజకవర్గంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పుల్లూరు బండ జాతరను ఏంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈజాతరకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండేగాక మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్నాటక తదితర రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి స్వయంభూ లక్ష్మి నర్సింహస్వామి దర్శించుకుంటారన్నారు. ఐదు రోజుల పాటు ఘనంగా జరిగే జాతరకు వచ్చే భక్తులకు మంచినీటి వసతి, దైవదర్శనానికి అవసరమైన క్యూలైన్లు ఏర్పాటు భక్తులకు ఏమైన ఆనారోగ్య సమస్యలు ఏర్పడితే అక్కడ చికిత్స అందేవిధంగా ఆరోగ్య శిబిరాన్ని రక్షణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన చెప్పారు. సిద్దిపేట,దుబ్బాక ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడిపించాలని రెండు డిపోలు డిఎంలకు ఆయన సూచించారు. జాతర ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆయన సూచించారు. గత ఐదేళ్ల కాలంలో పుల్లూరు దేవాలయాన్ని సుమారు ఐదు కోట్లతో అభివృద్ధి చేశామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు కూడ చేసి పుల్లూరు బండదేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునే విధంగా భవిష్యత్తులో పనులు చేపడుతామని హరీష్‌రావు తెలిపారు.ఈకార్యక్రమంలో వంశపార్యఅర్చకులు కలకుంట్ల రంగచార్యులు, చిలకమర్రి ఫణి,రోహిత్, పుల్లూరు గ్రామ సర్పంచ్ లత వెంకట్, సీనియర్ బిఆర్ఎస్ నేతలు ఏనుగుల రాములు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లెశం, కొత్తగల్ల శ్రీనివాస్, కనకమల్లేశం, యోగేశ్ కుమార్, కుంచం నాగరాజు, శ్రీనివాస్, శ్రీనివాస్, యాదగిరి, శంకర్ వైకుంతం తదితరులు పాల్గొన్నారు

## ఫజల్ రహెమాన్‌కు మంత్రి పొన్నం ఘన నివాళ్లు



**ప్రజాపక్షం/ హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఫజల్ రహమాన్ అనారోగ్యంతో హైద్రాబాద్‌లో చికిత్స పొందుతు శుక్రవారం మృతి చెందగా శనివారం అయన పార్థివదేహంను హుస్నాబాద్‌కు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు అయన పార్థివ దేహంపై పూల గుచ్చం ఉంచి ఘన నివాళ్లు అర్పించారు. మంత్రి వెంట కేడం లింగమూర్తి , బొల్లిశెట్టి శివయ్య, చిత్తారి రవిందర్,గులాబిల మల్లారెడ్డి, కవ్వలక్ష్మ రెడ్డి, అయనతో పాటు పాత్రికేయులు ఉమ్మడి అంద్రప్రదేశ్ ప్రెస్అకాడవి చైర్మెన్ దేవులపల్లి అమరేందర్, టియుడబ్యూలు జే రాష్ట్ర మాజీ అధ్యక్షులు నగునూరిశేఖర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఐలు రమేశ్, కొండ లక్ష్మన్, అన్నవరం దేవెందర్, కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్ష/లు తాడురి కరుణకర్,జెన్నరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హుస్నాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పిట్లల తిరుపతి, కార్యదర్శ చల్లారాజు , కళాచందర్, వరియోగుల మురళిధర్‌స్వామి, ముస్కుల రాంరెడ్డి, చిద్రాల శ్రీనివాస్ , సదానందం,శ్రీనివాస్ కదరత్‌హాళి, తోపాటు పట్టణ పాత్రికేయులు, పట్టణ ప్రముఖులు పాల్గోని ఘన నివాళ్లు అర్పించారు.

## మానవత్వం చాటుకున్న కొన్నె సర్పంచ్ స్వర్ణలత శివకుమార్‌గౌడ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పదవి అనేది అధికారం చెలాయించడానికి కాదని ప్రజలకు సేవచేయడానికి అని కొన్నె సర్పంచ్ స్వర్ణలత శివకుమార్‌గౌడ్ మరోసారి నిరూపించకున్నారు. గ్రామానికి చెందిన గునుగంటి భాగ్య లక్ష్మి (38) శనివారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. మా సర్పంచ్ మాటల్లోనే కాదు చేతల్లోను ప్రజల మనిషి అని నిరూపించుకుంటున్నారని ప్రజలు సర్పంచ్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ కమలాకర్, నాయకులు నర్సయ్య, బాలరాజు, అశోక్, కుమారస్వామి, నరసింహులు, రవి, నవీన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం

**ప్రజాపక్షం/ తొర్రూరు :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీని కైవసం చేసుకొని సత్తా చాటుదామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్‌లో తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తొర్రూరు పట్టణంలోని పదహారు వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తుందన్నారు. ఎవరితోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఒంటరిగానే పోటీ చేస్తామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ జనగామ జిల్లా ఇన్‌చార్జ్ కట్ట సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఎలాంటి విబేధాలు లేకుండా పార్టీ నిర్ణయం మేరకు పని చేయాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో, తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తుందని చెప్పారు. అనంతరం నియోజకవర్గంలోని సర్పంచ్, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా గెలిచిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నవీన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, దేవరాయ ఎల్లయ్య, సీనియర్ జిల్లా నాయకులు శశిధర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.సంపత్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు కోటేశ్వర్, శ్రీనివాస్, కృష్ణరెడ్డి, పులేందర్, సత్యనారాయణ, వివిధ మండలాల అధ్యక్షులు, బీజేపీ జిల్లా నాయకులు, పట్టణ సీనియర్ నాయకులు, వివిధ బూత్ కమిటీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు




**ప్రజాపక్షం/గజ్వేల్:**రాష్ట్రంలో జిల్లాలను రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ హెచ్చరించారు. శనివారం గజ్వేల్ లో బిఆర్ఎస్ శ్రేణులు, వివిధ సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టగా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధుతో కలిసి ఆయన మాట్లాడారు. కొన్ని జిల్లాలను కుదిస్తామని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని నిలదీశారు. పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ కొత్త జిల్లాలను ఏర్పాటు చేయగా, కొన్ని సమస్యలు తలెత్తుతున్నట్లు మంత్రి పొంగులేటి చెప్పడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆర్టికల్ 3 ద్వారా రాష్ట్రాన్ని సాధించుకోగా, తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలకు ఇబ్బందులు ఉండకూడదని కేసీఆర్ కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేసి ఆకాంక్ష నెరవేర్చినట్లు గుర్తు చేశారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లోని మండలాలను కరీంనగర్ లో కలుపుతామని చెప్పినట్లు గుర్తు చేశారు. సిరిసిల్ల, సిద్దిపేటపై ప్రత్యేక శ్రద్ధ పెడతామని చెప్పి పొంగులేటి అవివేకంతో మాట్లాడడం రాజ్యాంగ విరుద్ధమని, అయితే కేసీఆర్ రాజ్యాంగ బద్ధంగా జిల్లాలు ఏర్పాటు చేసి పాలన అందించినట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడితే హర్షించరని హెచ్చరిస్తూ, సిద్దిపేట జిల్లా తొలగిస్తామనే విషయాన్ని విరమించుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంపై తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీలకు అతీతంగా ఉద్యమిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు అల్వాల బాలేష్, బొగ్గుల చందు, పంబాల శివకుమార్, నర్సింగరావు, గొడుగు స్వామి, తుమ్మ శ్రీనివాస్, చేబర్తి సురేష్, గాలెంక శ్రీనివాస్, బైంర శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం మండల కేంద్రంలో 'క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువతకు మానసిక ఉల్లాసం కల్పించడంతో పాటు క్రీడా ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో ముత్తారం క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ–2026 పేరుతో భారీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామీణ ప్రాంత యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ,ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా చేయడమే ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్‌లో ముత్తారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి యువ క్రీడాకారులు పాల్గొననున్నారని తెలిపారు.ప్రతిభావంతులైన ఆటగాళ్లకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా ఈ టోర్నమెంట్ నిలవనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ,ఐక్యత,పోటీ స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు సమాజంలో సౌహార్ద వాతావరణాన్ని తీసుకువస్తాయని వారు తెలిపారు.అదేవిధంగా చిన్న వయస్సు నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో పిల్లల కోసం ప్రత్యేకంగా అండర్–16 క్రికెట్ టోర్నమెంట్‌ను కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ అండర్–16 టోర్నమెంట్ ద్వారా భవిష్యత్‌లో జిల్లా,రాష్ట్ర స్థాయిలో రాణించే క్రీడాకారులు వెలుగులోకి వస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.మండలంలోని యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో టోర్నమెంట్‌లో పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఫిజికల్ పిట్నెస్ కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :**జిల్లా ఎస్పీ పరితోష్ ఆదేశాను సారంగా శనివారం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు వీక్లి పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ పోలీస్ శాఖలో పిజికల్ పిట్నెస్ చాలా ముఖ్యమని,, శారీరకంగా ,మానసికంగా పీట్ గా ఉన్నప్పుడే ఏలాంటి పరిస్థితులలోనూ సమర్థవంతంగా విధులను నిర్వ_ర్తించగలమని అన్నారు. ప్రతి రోఉ యోగా వ్యాయామం చేస్తూ ఫిజికల్ ఫిట్ నెస్ కాపాడుకోవాలని అదికారలకు సూచించారు. జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది విది నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని సిబ్బందికి వ్యక్త గత సమస్యలు ఉన్న డ్యూటీ పరంగా ఏలాంటి సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. చెడు వ్యసనాలకు ,చెడు స్నేహాలకు అలవాటు పడి విధులో నిర్లక్ష్యం వహించి పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే సహించేది లేదని శాఖ పరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ వీక్లీ పరేడ్‌లో ఆర్ఐలు, రాజశేఖర్ రెడ్డి ఆర్ఎస్ఐలు డ్రిల్ ఇన్స్‌ట్రక్టర్లు సిబ్బంది తదితరులున్నారు.

## 19వ నుండి 21వరకు దక్షిణ విజ్ఞాన ప్రదర్శన



**ప్రజాపక్షం/సంగారెడ్డి :**దక్షిణ భారత విజ్ఞాన ప్రదర్శన జనవరి 19 నుండి 23 జనవరి వరకు సంగారెడ్డి జిల్లా ఆర్‌సీ పురం ,మండలం కొల్లూరు క్యాంపస్‌లోని ది గౌడియం స్కూల్‌లో నిర్వహించనున్నట్లు , ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ,జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విజ్ఞానప్రదర్శనలో తెలంగాణ ,ఆంద్రప్రదేశ్ ,కేరళ, తమిళనాడు,కర్ణాటక , రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి కేంద్ర పాలిత ,ప్రాంతం నుంచి విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొనున్నారు. ఈ సమావేశంలో కార్యక్రమ సిద్దత నిర్వహణ సామర్థ్యం కాలపట్టికలు, ఎదురయ్యే సవాళ్లు ,విజయవంతంమైన నిర్వహణకు అవసరమైన కార్యాచరణ అంశాలపై సమీక్ష జరిపారు. జిల్లా విద్యాశాఖాదికారి అన్ని కమిటీల కన్వీర్లు సహ కన్వీనర్లతో వ్యక్తిగతంగా చర్చించి అవసరమైన సూచనలు అందజేశారు. ఈ సమావేశానికి సంబందిత కమిటీ కన్వీనర్లు సహా కన్వీనర్లు సభ్యులు హాజరై సమిష్టి సమన్వయంతో కూడిన ప్రయత్నాల అవసరాన్ని హైలెట్ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అదికారి లింబాజీ, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, ఎంఈవోలు విద్యాసాగర్, నాగేశ్వర్ నాయక్, మొహమ్మద్ జాకీర్ హుస్సేన్, అనురాద శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేటి ఎల్లవ్వ జాతర వేలంలో రూ.1లక్ష 3వేల ఆదాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని బమ్మెర గ్రామ శివారులో ఈ నెల 16న నిర్వహించనున్న ఆలేటి ఎల్లవ్వ జాతర ఆదాయం కోసం నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ. 1,03,000 ఆదాయం వచ్చినట్లు గ్రామసర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్ తెలిపారు. శనివారం ఈ వేలం ప్రక్రియను నిర్వహించారు.కొబ్బరి కాయల అమ్మకం బత్తిని శ్రీను రూ.70వేలు, పార్కింగ్ చలపతి రూ.18వేలు, దుకాణాలు దండు రాంచంద్రయ్య రూ.7వేలు, వైన్స్ ఆలకుంట్ల సైదులు రూ.5వేలు, ప్రసాదం శంకరయ్య రూ.3వేల 500.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా గ్రామపంచాయతీ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారుతెలిపారు.